
# టానా-ఆంధ్రసచిత్రవారపత్రికల సంయుక్త సాహితీసంబరం పోటీలో బహుమతి పొందిన కథ

## వాడే వీడు

—ఉత్పల వరదరాజా



"ఒరే కిట్టయ్యా! పట్నంలో జాగ్రత్తగా మసులుకో పొట్టకూటి బతుకు మనది. ఎవరితో గొడవలు పెట్టుకోకు ఆనందరావు చెప్పినట్టు యినుకో . నిన్ను బాగా చూసుకుంటాడు. కడుపు నిండా తిండిపెడతాడు! ఖాళీగా వున్నరోజు పట్నంలో సినిమా చూడొచ్చు. యాడికి పోయినా అద్రను కాగితం జేబులో పెట్టుకో. ఎవరన్న మాటంటే తలవంచుకో-చూడు! పట్నంలో చాలామంది రాళ్ల మేడల్లో వుంటారు. వాళ్ల మనసులు రాళ్లేరా" అన్నాడు రాజయ్య.

మూడు నెలల క్రితం కిష్టయ్య ఆనందరావు యింట్లో పనికివచ్చాడు.

రాజయ్యకు యింకా నలుగురు కొడుకులున్నారు. అతను తనను మర్చిపోవచ్చు. అసలు మర్చిపోయాడు అనుకున్నాడు కిష్టయ్య. తనను యిలా బ్రతిమాలి పంపినందుకు కిష్టయ్యకు కోపం వచ్చింది.

మూడు పూటలు తిండి, చేతికి పాతిక రూపాయలు యిస్తే తండ్రికి వంద పంపుతున్నా బండెడు చాకిరీ చేస్తూ. ఒకోసారి రాజయ్యమీద, తల్లిమీద కోపం ముంచుకువస్తుంది.

పల్లెటూరి జీవితంలో ఎంతో కాలం గడిచిపోయింది. వూరి చెరువు, దేవుడు గుడి, పచ్చని పంట పొలాలు, సినిమా కోసం మూడు మైళ్ల ప్రయాణం యివన్నీ అనుభూతులుగా మిగిలాయి.

తండ్రి'రావు' గారి దగ్గర పాలేరు.

అందరూ కూలి పనులు చేసుకు బ్రతకాలి. నారు పోయడం, పొలం కాయటం, కోతలు కోయటం, తూర్పార బోయటం-

అదోరకమయిన వాతావరణం!

రావుగారి అల్లుడు ఆనందరావు.

పట్నంలో పనిమనుషులు దొరకలేదు. దొరికినా సక్రమంగా వుండరు. వున్నా సరిగా పనిచేయరు.

అందుకే రావుగారు అన్నారు 'ఒరే రాజయ్యా-మీ కిష్టిగాడ్ని

శ్రీ ఉత్పల వరదరాజా 'వాడే వీడు' మినీ కథా రచయిత. వీరు పుట్టింది అల్లూరులో. పెరిగింది, విద్యాభ్యాసం, చిరుద్యోగం పొన్నూరులో. వివిధ పత్రికలలో సీరియల్ నవలలు, కథలు వచ్చాయి. ఆలిండియా రేడియోలో సీరియల్స్, నాటికలు, ప్రసంగాలు, కథానికలు, పాటలు ప్రసారం చేయబడ్డాయి. శ్రీ శక్తి మహిమలు, జై భద్రకాళి, దగాపడ్డ చెల్లెళ్లు, చక్రబంధం మొదలగు సినిమాలకు మాటలు, పాటలు వ్రాశారు. యువరచయితలను, కళాకారులను, వారిలో నిగూఢమై వున్న కళాశక్తికి రూపకల్పన చేయడం వారి ధ్యేయం.

"నాకు మొదటి నుండి అందిస్తున్న



ఆంధ్రసచిత్రవారపత్రిక పసడ ఆశిస్సులను నేను మరువలేను. ఈనాడు నా మినీ కథకు ఇచ్చిన బహుమతి ద్వారా నన్ను ఎంతగానో ప్రోత్సహించినందుకు వారికి నా కృతజ్ఞతలు" అంటున్నారు.


పై వారమే
టానా పెద్ద
కథల పోటీ
ఫలితాలు !

## తానా-ఆంధ్రసచిత్ర వారపత్రికల సంయుక్త సాహితీ సంబరంలో బహుమతి పొందిన కవిత!



"అమ్మ" కవితా రచయిత శ్రీ శింగరాజు శ్రీనివాసరావు ప్రకాశం జిల్లాలోని పొదిలిలో నివసిస్తున్నారు స్టేట్ "బ్యాంక్ ఆఫ్ ఇండియా"లో క్లర్కు- కం- కాషియర్‌గా పని చేస్తున్నారు ఇది బహుమతి పొందిన వీరి తొలికవిత తీరిక వేళల్లో కవితలు వ్రాయడం, నాటకాలు వేయడం వీరిహాబీ. "తొలిసారిగా నాకు బహుమతి రుచి చూపిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక వారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు" అంటున్నారు

# అమ్మ

-శింగరాజు శ్రీనివాసరావు

రుధిర ఖండానికి రూపునిస్తుంది
కానీ ఆమె శిల్పి కాదు!
మాంసపు ముద్దకు జీవం పోస్తుంది
కానీ తాను బ్రహ్మ కాదు!
మలమూత్ర మాలిన్యాలను మోస్తుంది
కానీ ఆవిడ ధరణి కాదు!
చేతి చొరవలను కాలితన్నులను సహిస్తుంది
కానీ యీమె శిల కాదు!
చిరంజీవులుగా దీవిస్తుంది
కాని తాను చిరాయువు కాదు!
కరుగుతూ వెలుగునిచ్చే
ఆ అమృతమూర్తిని
ఏమని పిలవాలి? మనం
దేవతయనా! - లేక
జీవితమనా!! ఏమని?
ఆమె అనుక్షణం మరువలేని
మధుర ప్రేమమూర్తి!
కనుకే ఆమె మనకు అమ్మ!! - అమ్మకు మరో పేరులేదు!

పంపరాదంట్రా పట్నం పనిచేసుకుంటాడు. పావలా డబ్బులు పంపుతాడు' అన్నాడు.

రాజయ్య భార్యతో అంటున్నపుడు తను వేదనపడ్డాడు.

అమ్మా నాన్నలను వదిలి వుండాలి.

పట్న జీవితం-

ఒక రకంగా భయంగా గుబులుగా ఆందోళనగా వుంది. రాజయ్య బ్రతుకుతెరువు చూసుకోవాలిరా కిష్టయ్యా అంటూ బలవంతంగా పట్నం పంపాడు.

* * *

'మీనాన్న దగ్గరికి వెళ్ళివస్తావంట్రా' ఆనందరావు ఒకసారి అన్నాడు.

తలూపాడు తను. తన వూరు వెళ్లాలి.

రాజయ్యకు వుత్తరం వ్రాశారు. తన సొంతవూరు కిష్టయ్య బయలుదేరాడు. 'వారంరోజుల్లో వచ్చెయ్. అలాగే వుండిపోతావా?' ఆనందరావు ప్రశ్న.

'వత్తానండి' అన్నాడు కిష్టయ్య.

మూడు నెలల తరువాత వూరి పొలిమేరలో బస్ దిగాడు కిష్టయ్య.

అప్పటికి రెండు రోజులుగా వర్షం కురిసి వెలిసింది. నేలంతా చిత్తడిగా, బురదగా వుంది. చెప్పులు తీసి చేత్తో పట్టుకున్నాడు. నడుస్తు వుంటే కాలుజారిపోతుంది.

మూడు నెలల తరువాత వచ్చినా, మూడు సంవత్సరాల తరువాత వచ్చినట్లుంది తనకు.

వూరి చెరువు దగ్గరికొచ్చాడు.

ఎదురుగా దేవుడు గుడి మీద పావురాలు ఎగురుతున్నాయి.

చిన్నప్పటినుండి వాటిని అలా చూడటం కిష్టయ్యకు యిష్టం. గత జన్మస్మృతులు గుర్తుకు వచ్చినట్లు చూడసాగాడు.

యింటికి రావడంతో తండ్రి, తల్లి, తమ్ముళ్లు ఆప్యాయతగా కౌగిలించుకున్నారు.

యింటిముందు అంతా చిత్తడినేల.

బట్టలు విప్పాడు.

"ఎక్కడవుంచాలి?" యింట్లో తన బట్టలు తగిలించుకునే చోటులేదు.

వూరువాళ్లు వచ్చి పరామర్శించారు. తను ఎంతో గొప్పవాడయిపోయిన భావన వారిలో చోటుచేసుకుంది.

యింట్లో కూర్చున్నాడు.

పిడకల పొయ్యి, యిల్లంతా పొగమయం. కళ్లు మండుతున్నాయి. చిరాకేసింది కిష్టయ్యకి.

భోజనం వడ్డించింది తల్లి.

దంపుడు బియ్యం, ఒక గుడ్డు పెట్టింది.

ముద్ద మింగుడు పడలేదు. ఆనందరావు యింట్లో మూడు కూరలతో లేని రోజు వుండదు. తినబుద్ధికావడం లేదు. కంచం విసిరికొట్టాలనుకున్నాడు. పెరుగు లేదు. మజ్జిగలాంటి నీళ్లు పోసింది.

ఆ యింట్లో వుండలేకపోయాడు కిష్టయ్య! కాదు-యిమడలేకపోతున్నాడు.

గతంలోవున్న కిష్టయ్య వేరు. యిప్పుడు వేరుగా వున్నాడు.

మరునాడు బయలుదేరాడు. రాజయ్య అభిమానం, తల్లి ప్రేమ, అన్నదమ్ముల అనుబంధం కిష్టయ్యను ఆపలేదు.

కిష్టయ్య వెళ్లిపోతుంటే రాజయ్య 'అప్పుడే వెళ్లిపోతున్నావురా అయ్యా' అని మాత్రం అన్నాడు.

తిరిగి వచ్చిన కిష్టయ్యను చూసి 'కనిపించడు కాని వీడికి పనిమీద శ్రద్ధ ఎక్కువ' అనుకున్నాడు ఆనందరావు. అమాయకుడు!

●